## క్లుప్తంగా

### నక్కబండ దాహార్తి తీరింది



పుంగనూరు: పట్టణంలోని నక్కబండలో మంచినీటి సమస్య నివారించేందుకు మంగళవారం కౌన్సిలర్ మనోహర్, మైనారిటీల నాయకుడు ఖాదర్‌బాషా కలసి బోరు వేయించారు. మనోహర్ మాట్లాడుతూ నీరు పుష్కలంగా పడటంతో నక్కబండ దాహార్తి తీరిందని తెలిపారు. త్వరలోనే పైపులైన్లు వేస్తామన్నారు.

### ఆకట్టుకున్న లేగ దూడల ప్రదర్శన

శాంతిపురం: లాభసాటి పాడి పశువుల కోసం లేగ దూడల స్థాయి నుంచి వాటి ఆరోగ్యం, ఎదుగుదలపై శ్రద్ధ వహించాలని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ (తిరుపతి) ఏడీ డాక్టర్ బాలసుబ్రమణ్యం అన్నారు. చెంగుబళ్ల పంచాయతీ శివకురుబూరులో మంగళవారం ఏర్పాటు చేసిన లేగ దూడల ప్రదర్శన ఆకట్టుకుంది. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు దీనిని ప్రారంభించారు. పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వెటర్నరీ ఏడీలు డాక్టర్ ఆరీఫ్, మృణాళిని పాల్గొన్నారు.

### ఎస్‌ఐగా సుకుమార్

రొంపిచెర్ల: ఎస్‌ఐగా సుకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పుంగనూరు నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై రాగా, ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ కృష్ణయ్యను ఎన్నికలలో బదిలీలలో భాగంగా బైరెడ్డిపల్లెకు బదిలీ అయ్యారు.

### 214 మందికి వైద్య పరీక్షలు

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సర్పంచ్ ఆవుల అరుణ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరం నిర్వహించారు. 214 మందికి వైద్యాధికారులు హరికుమార్, జస్వంత్, మౌనిక, నందిని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళ్లద్దాల కోసం 35 మందిని ఎంపిక చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఎన్. రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు.

### పకడ్బందీగా విధులు నిర్వర్తించండి

కుప్పం: ఎన్నికల ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్‌ఈఓ సుబ్బరాజు ఆదేశించారు. మంగళవారం ఆయన కుప్పం ఎస్‌ఈబీ స్టేషన్‌ను పరిశీలించారు. కుప్పం నియోజకవర్గం మూడు రాష్ట్రాల సరిహద్దులో వుండడం వల్ల మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సిబ్బంది నిరంతరం పనిచేయాలన్నారు. సీఐ సుజనాబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటరుగా నమోదుకండి

పుంగనూరు: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కమిషనర్ నరసింహప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ ఐకేపీ మహిళలతో ఓటర్ల నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్‌మిషన్ కో–ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌పీ మస్తాని పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు బాసట



మహిళలకు చేయూత మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటే గౌడ



కార్యక్రమానికి హాజరైన మహిళలు

- సామాజిక న్యాయంతో మహిళలకు రిజర్వేషన్లు
- పేదింటి ఆడపడుచులకు అండగా జగనన్న ప్రభుత్వం
- మహిళలకు చేయూత చెక్కు పంపిణీలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం : మహిళా సాధికారతకు జగనన్న ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలో దాదాపు 3,607 మంది లబ్ధిదారులకు 4వ విడత చేయూత కింద రూ. 6.76 కోట్లను ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ సందర్భంగా మంగళవారం చేయూత మెగా చెక్కును స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తొలుత మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదింటి ఆడపడుచుల కుటుంబాలకు తమ ప్రభుత్వం తోడ్పాటునిస్తోందని, సంక్షేమ పథకాలతో అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి ఆదుకుంటోందన్నారు. ఈ పథకాలన్నిటికీ దళారీలు, దొంగ జన్మభూమి కమిటీలు లాంటివి లేకుండా ముఖ్యమంత్రి జగనన్న నేరుగా బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. ఇలా రాష్ట్రంలో మహిళలతో పాటు ప్రజలందరికీ మంచి చేయాలని జగనన్న ఆలోచిస్తున్నా, దేశమే కాకుండా ప్రపంచం మొత్తం జగనన్న అమలు చేస్తున్న పథకాలకు ప్రశంసలు కురిపిస్తున్నా టీడీపీ మాత్రం నిత్యం బురద చల్లడమే పనిపెట్టుకుందని విమర్శించారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఐదేళ్లలో ఎన్ని కష్టాలొచ్చినా ఏ పథకాన్నీ ఆపకుండా అమలుచేశారని, టీడీపీ నాయకులు గ్రామాలకు వెళ్లి తమ హయాంలో ప్రజలకు 'ఈ మంచి చేశాం..మాకు ఓటేయండి..' అని అడిగే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదన్నారు. మీకు మంచి జరిగి ఉంటేనే మాకు ఓటేయండి అని అడిగే సత్తా ఉన్న ఏకైక ముఖ్యమంత్రి ఒక జగనన్న మాత్రమే అన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సర్పంచ్ చంద్రమ్మ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, ఎంపీటీసీ లేఖ్య, నాయకులు చంద్రప్ప, చలపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఏపీఎం హరినాథ్, సర్పంచులు, ఎంపీటీసీలు, వెలుగు సీసీలు, వీఓ లీడర్లు, సంఘమిత్రలు, మహిళలు పాల్గొన్నారు.

### అభివృద్ధి పథంలో కుప్పం రైల్వే స్టేషన్ : ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: కుప్పం రైల్వే స్టేషన్ అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. కుప్పం రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్కీమ్‌లో ఎంపిక అవడంపై మంగళవారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. రూ.15 కోట్లతో కుప్పం రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి చేసేందుకు రైల్వే శాఖ నిధులు మంజూరు చేయడం శుభసూచకమన్నారు. గతంలో ఎంపీ రెడ్డెప్ప రైల్వే బోర్డు సభ్యులుగా కుప్పం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎంపీ విజ్ఞప్తి మేరకు ఇక్కడ రైల్వే స్టేషన్‌కు సౌకర్యాలను రైల్వే శాఖ కల్పిస్తోందన్నారు. కుప్పం అండర్ బ్రిడ్జి నిర్మాణం, అదనంగా రైల్వే ప్లాట్‌ఫామ్, వృద్ధులకు సౌకర్యంగా లిఫ్ట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దీంతో పాటు గుడిపల్లె రైల్వే స్టేషన్ వద్ద ఫ్లైఓవర్ అండర్ బ్రిడ్జి మంజూరు చేశారని, దీంతో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను కుప్పం రైల్వే స్టేషన్‌లో నిలిపేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇక, మల్లానూరు రైల్వే స్టేషన్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని రైల్వే అధికారి అనురాధసింగ్ దృష్టికి తీసుకువచ్చారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



కుప్పంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్రబలగాలు



బైరెడ్డిపల్లెలో..



పుంగనూరులో..

కుప్పం: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కుప్పం డీఎస్పీ శ్రీనాథ్ అన్నారు. మంగళవారం కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడిపల్లె పోలీసుస్టేషన్ల పరిధిలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. పట్టణంలో అర్బన్ పోలీసు స్టేషన్ నుంచి పాతపేట మీదుగా హెచ్‌పీ రోడ్డు, ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్, కొత్తపేట మీదుగా రూరల్ సీఐ కార్యాలయం వరకు, అలాగే శాంతిపురం మండలం తుమ్మిసి క్రాస్ నుంచి శాంతిపురం మీదుగా బడుగుమాకులపల్లె క్రాస్ వరకు కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో పోలీసులపై నమ్మకం, ధైర్యం నింపడానికి ఈ కవాతు చేశామని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి అందరూ సహకరించాలని డీఎస్పీ కోరారు. కార్యక్రమంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, సీఐలు రమణ, ఈశ్వరరెడ్డి, ఎస్‌ఐలు సుబ్బారెడ్డి, సుమన్, లక్ష్మీకాంత్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లెలో కవాతు**

బైరెడ్డిపల్లె: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బైరెడ్డిపల్లెలో మంగళవారం సీఐ క్రిష్ణమోహన్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఇండియన్ బ్యాంక్ నుంచి చెక్‌పోస్టు కూడలి వరకు కవాతు నిర్వహించాయి. సీఐ మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో ఎన్నికల నియమావళిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో ప్రచారాలు ప్రజలను రెచ్చగొట్టేలా చేయరాదన్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు, మైకులకు అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటేష్, కేంద్ర బలగాల బృందం పాల్గొన్నాయి.

**పుంగనూరులో..**

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కోరుతూ మంగళవారం పలమనేరు డీఎస్పీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీఐ రాఘవరెడ్డి పట్టణ వీధుల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని సీఐ కోరారు.

## టీడీపీ నేతలు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు

బైరెడ్డిపల్లె: పేద ప్రజలకు మంచి చేయని టీడీపీ నేతలు మండల వైఎస్సార్‌సీపీ నేతలపై వ్యక్తిగత విమర్శలు చేస్తుండటం శోచనీయమని జెడ్పీటీసీ ఆర్.కేశవులు మండిపడ్డారు. బైరెడ్డిపల్లెలో మంగళవారం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నేతలు ఎర్రచందనం స్మగ్లర్లు అని, రూ.300 జీతగాళ్లు కోట్లకు పడగలెత్తారని ఆరోపించడం సమంజసం కాదన్నారు. బైరెడ్డిపల్లెలో మొగసాల కుటుంబీకులు మండల ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, గతంలో టీడీపీ మండలాధ్యక్షుడుగా డాక్టర్ కదిరప్ప ప్రజలకు సేవచేశారని, దళితుడు ఎంపీపీగా ఉండటం ఓర్వలేక ఆ పదవిని లాక్కొని నట్టేట ముంచేసిన వారు తమ పార్టీ నేతలను విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప జయకుమార్, సర్పంచులు వెంకటేష్, రమణారెడ్డి, రాజప్ప, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కార్తిక్, వైఎస్సార్‌సీపీ నేతలు తబ్రాజ్‌బాషా, అభినవ్, లక్ష్మీనారాయణ, కిశోర్‌రెడ్డి, శివకుమార్, సంపంగి, శేఖర్, వెంకటరమణ, కుమార్ పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చౌడేపల్లె: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.1.40 లక్షల చెక్కులను జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు మంగళవారం పంపిణీ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో లద్దిగంకు చెందిన జి.నాగరత్నమ్మ రూ.60 వేలు, బయ్యప్పల్లెకు చెందిన కె.దీక్షిత రూ.50 వేలు, నాయునివారిపాళ్యంకు చెందిన ఎలకపల్లి స్వీటీకి రూ.30 వేల చొప్పున ఆర్థిక సాయం మంజూరైంది. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో తమను ఆదుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచులు వరుణ్‌భరత్, ఓబుల్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హక్కు పత్రాల పంపిణీ

పలమనేరు: మున్సిపాలిటీలోని 18వ వార్డులో పలువురు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై యాజమాన్య హక్కు పత్రాలను పలమనేరు మాజీ కన్వీనర్, వార్డు కౌన్సిలర్ మండీసుధా మంగళవారం పంపిణీ చేశారు. అలాగే కొత్తపేటలో కూడా జగ్గ ఆధ్వర్యంలో ఇదే కార్యక్రమం నిర్వహించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ రాగిపాళెం రవి, నాయకులు రాజేష్, కౌన్సిలర్ శ్యామ్ సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఈరోజు

**ఎమ్మెల్యే పర్యటన**

పెద్దపంజాణి: మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెంకటేగౌడ బుధవారం ప్రారంభోత్సవాలు చేస్తారని ఎంపీపీ రెడ్డెప్ప, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి మంగళవారం తెలిపారు. రాయలపేట ఆరోగ్య కేంద్రం, వీరప్పల్లె సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్డు, కొత్త బోర్‌వెల్ పనులు, ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ, చలమంగళం సచివాలయ భవనం, 12.30 గంటలకు లింగాపురం రైతు భరోసా కేంద్రం, పెద్దవెలగటూరు సచివాలయ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని తెలియజేశారు.

**మార్కెట్ల వేలం**

శాంతిపురం: బడుగుమాకులపల్లె వారపు సంతగేటు వసూలు హక్కుల కోసం బుధవారం కెనమాకులపల్లె గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ ఏవీ జయరాం, పంచాయతీ కార్యదర్శి అశ్వత్థనారాయణ తెలిపారు. అలాగే వారపు సంత దుకాణాలు, పశువుల సంత, ప్రైవేటు వాహనాలు, గొర్రెలు, కోళ్ల గేటుకు వేర్వేరుగా వేలం నిర్వహిస్తామన్నారు.

# ప్రజల నుంచి ఆవిర్భవించిందే వైఎస్సార్ సీపీ

- ఎమ్మెల్యే వెంకటేగౌడ



గంగవరం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



పుంగనూరు: సంబరాలు నిర్వహిస్తున్న నాగభూషణం, అలీమ్‌బాషా తదితరులు

గంగవరం: రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజల గుండెల్లోంచి ఆవిర్భవించిందే వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ 14 ఆవిర్భావ దినోత్సవాన్ని గంగవరంలోని పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంతి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఇప్పటి వరకు పార్టీ సాగించిన ప్రస్థానాన్ని వివరించారు. 51శాతం ఓట్లతో దేశంలోనే అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాలను పార్టీ కైవశం చేసుకుని ప్రభుత్వాన్ని సాధించామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పలు రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయన్నారు. ఈ సుపరిపాలన ఇలాగే కొనసాగించడానికి రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, నాయకులు చంద్రప్ప, చలపతిరెడ్డి, ఆనంద, మంజు, రెడ్డి పాల్గొన్నారు.

**పలమనేరులో..**

పలమనేరు: పట్టణంలోని 18 వార్డులో స్థానిక పార్టీ నాయకులతో కలసి పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించి, వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమాన్నిమండలంలోని నక్కపల్లెలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు.



పలమనేరు: నక్కపల్లెలో..



కల్లూరులో..

**వి.కోటలో..**

వి.కోట: ఎంపీపీ యువరాజ్, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ సర్కిల్‌లో పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. అలాగే అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు ఎస్‌ఏగౌస్, ఖలీఫ్, వైస్ ఎంపీపీ లక్ష్మన్ రెడ్డి, నాయకులు కిషోర్‌రెడ్డి, అబ్బూఖాన్, బాలాజీ, భూపతి, బాబు, కృష్ణమూర్తి, పీఎస్ హరినాథ్, సుధాకర్‌రెడ్డి, సతీష్, మురళి, రమేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

**పుంగనూరులో..**

పుంగనూరు: మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఎగురవేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు జయరాం, కొత్తపల్లె చెంగారెడ్డి, బోయకొండ ఆలయ డైరెక్టర్ రాజేష్, పార్టీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్, నరేష్ పాల్గొన్నారు.

**సదుంలో..**

సదుం: జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ, దివంగత వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, గౌరీరెడ్డి, ఖాజాపీర్, ఖమ్రుద్దీన్, పుట్రాజు, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

**కల్లూరులో..**

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి మాట్లాడారు. హేమసుందరరెడ్డి, నాగరాజప్రసాద్, ముర్వత్ బాషా, రాయల్ మోహన్, ప్రసాద్, చంద్రశేఖరరెడ్డి, ఎంపీటీసీలు పోకల చంద్ర, రెడ్డి అహమ్మద్, సర్పంచ్ షకూర్, దామోదర్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

**రొంపిచెర్లలో..**

రొంపిచెర్ల: రొంపిచెర్లలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేశారు. మండలంలో చేసిన అభివృద్ధిని వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, రామనారాయణ రెడ్డి, అలీంఖాన్, బాలాజీ, యుగంధర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కరీముల్లా, భాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం, విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

**రామకుప్పంలో..**

రామకుప్పం: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచి మాట్లాడారు. విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు నితిన్‌రెడ్డి, సర్పంచ్ మురళీకృష్ణ, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీనేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



వి.కోట: ఆస్పత్రిలో రోగులకు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, నాయకులు



సదుం: కేక్ కట్ చేస్తున్న నాయకులు



రొంపిచెర్ల: పార్టీ జెండా ఎగుర వేస్తున్న మండల కన్వీనర్

### తాగునీటి సమస్యలకే ప్రాధాన్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి

పలమనేరు: మున్సిపాలిటీలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకునేందుకే అధిక ప్రాధాన్యతనిచ్చామని మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. రూ.60లక్షలతో ఎంపీ నిధుల ద్వారా మంజూరైన 15 పనులకు కౌన్సిల్ ఆమోదం లభించింది.14,15 ఆర్థిక సంఘ నిధులకు సంబంధించిన వ్యవహారాలు, పట్టణంలో మంచినీటి సరఫరాపై చర్చించారు. వేసవిలో మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.30లక్షలను వెచ్చించనున్నట్టు చైర్‌పర్సన్ తెలిపారు.పట్టణంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



రామకుప్పం: రామకుప్పం పంచాయతీ మిట్టపల్లెకు చెందిన జయరామప్ప మంగళవారం మృతి చెందాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప స్థానిక నేతలతో కలసి మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక సర్పంచ్ మురళీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, నేతలు మధు, బాబు, రామిరెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు

వి.కోట: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎంపీపీ యువరాజు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ స్థాపించిన ఎన్‌వీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా టెన్త్ విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తున్నట్టు ఎంపీపీ చెప్పారు. పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శులు నాగరాజు, గౌస్, ఖలీఫ్‌సాబ్, నాయకులు భూపతి, సతీష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపంజాణి మండలంలో..**

పెద్దపంజాణి: రాయలపేట, రాజుపల్లె, నేలపల్లె పాఠశాలల్లో విద్యార్థులకు ఎన్వీజీ ట్రస్టు సౌజన్యంతో విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఎంపీపీ రెడ్డెప్ప, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.